## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:210 | గురువారం ఫిబ్రవరి 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

### రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## ప్రభుత్వ ఖాజానాకు రూ.43 కోట్ల నష్టం.. ఇద్దరి అరెస్ట్




నల్గొండ: ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన ఇద్దరు నిందితులను నల్గొండ పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఎస్సీఎస్సీఎల్) నల్గొండ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఎస్‌డీపీవో కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు విచారణ చేపట్టి,

2లో..

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి..

### వేగవంతమైన సేవలు అందిస్తాం: పొంగులేటి

హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు.

2లో..



## హెరిటేజ్‌కు విఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం



### జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా
### బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా
### మీడియా చాట్‌లో లోకేశ్

బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి?

2లో..

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు



2లో..

## రాష్ట్ర చరిత్రలోనే ఆదర్శ కాలనీ



### ఇందిరమ్మ ఆదర్శ కాలనీని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్ర చరిత్రలో ఒక పురపాలక సంఘంలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు పంచేందుకు సిద్ధం చేయడం ఇదే ప్రథమమని, ఇది రాష్ట్రంలోనే ఆదర్శ ఇందిరమ్మ ఇళ్ల కాలనీ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఇందిరమ్మ ఆదర్శ కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

2లో..

## రాష్ట్రంలో 26 మంది ఆర్డీవోల బదిలీ

అమరావతి: రాష్ట్రంలో 26 మంది ఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో దాఖలైన రిట్ అప్పీల్ తీర్పును అనుసరించి బదిలీ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి పోస్టింగ్‌ల కోసం జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్



వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు.

2లో..

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ



2లో..

## నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త.. భక్తులకు తితిదే సూచన



2లో..

## ఏపీలో 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు



అమరావతి: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లపై ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు పంపిణీ చేయనుంది.

2లో..

## అరుణాచలేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు తాటి




**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలం (తిరువణ్ణామలై) క్షేత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు వారి తనయుడు తాటి రవికుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణాచలేశ్వర స్వామి వారి దయతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆ పరమేశ్వరుని శుభాశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అరుణాచలేశ్వర స్వామి వారిని ప్రార్థించినట్లు తాటి. వెంకటేశ్వర్లు తెలిపారు.

## తీదేడులో భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

- రామలింగ స్వామి గుట్టపై దక్షిణ మండపానికి శంకుస్థాపన




**చింతపల్లి ఫిబ్రవరి 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగ స్వామి గుట్టపై నూతనంగా నిర్మించనున్న దక్షిణ మండపం (హాల్) కు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణ శర్మ సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు.

## ఆనందపురం కూడలిలో భారీగా నిలిచిన వాహనాలు



ఆనందపురం: విశాఖ నగరం నుంచి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు వెళ్లే వాహనాలతో ఆనందపురం కూడలిలో బుధవారం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆనందపురం వంతెన కింద నుంచి రోడ్డు మార్గం ఇరుకుగా మారడంతో పెందుర్తి నుంచి వచ్చే వాహనాలు ఆనందపురం మండలంలోని పరిసరాల వాహనాలతోనే నిత్యం రద్దీగా ఉంటుంది. విశాఖ నుంచి శ్రీకాకుళం, విజయనగరం వెళ్లే వాహనాలకు అదే దారి కావడంతో కిలోమీటర్ మేర నిత్యం వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జాతీయ రహదారుల అధికారులు పర్యటించినా సమస్య పరిష్కారం కాలేదు. ఇంటర్మీడియట్, పదో తరగతి సీబీఎస్ పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ కూడలి దాటేందుకు అరగంట ముందుగానే బయలుదేరాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

## ఏపీలో 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 1,683 ఆరోగ్య కేంద్రాల ద్వారా టీకాల పంపిణీ చేపట్టనున్నారు. బాలికల వ్యాక్సినేషన్‌కు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసుల గుర్తింపు సర్వే కొనసాగుతోంది. ఈ నెల 28న రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా టీకాల పంపిణీ జరగనున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

మొదటిపేజీ తరువాయి

నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ
పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

## నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త.. భక్తులకు తితిదే సూచన

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో వసతి గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై తితిదే అప్రమత్తమైంది. ఓ భక్తుడు మోసపోయిన ఘటనలో ఫిర్యాదు అందిన నేపథ్యంలో.. తితిదే విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, తితిదే పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించారు. ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు తితిదే ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తితిదే చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయించింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను తితిదే అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి..

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. ఇవాళ సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## వెలిగొండ పూర్తి కాకుండానే రజగన్ రిబ్బన్ కట్

జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ
ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

మొదటిపేజీ తరువాయి

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం

మొదటిపేజీ తరువాయి

క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు. జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాంలో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేనీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థులమేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీలో రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఈూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## రాష్ట్ర చరిత్రలోనే ఆదర్శ కాలనీ

మొదటిపేజీ తరువాయి

110 ఎకరాలలో రూ.125 కోట్లతో జీప్లస్-1 పద్ధతిలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు.

ఈ ప్రాజెక్టు కోసం తాను 14 సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాల కొరతను అధిగమించి పేదలకు ఇళ్లు పంపిణీ చేసేందుకు ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా 2013లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామన్నారు. అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో 50 శాతం పైగా పనులు పూర్తి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత భారాస ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా వదిలేసిందని, దీనికోసం నాడు ప్రతిపక్షంలో ఉండి కూడా కృషి చేశానన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఈ ప్రాజెక్టుకు రూ.75 కోట్లు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు చెప్పారు. 2,160 మంది నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

ప్రతి ఫ్లాట్‌కు రూ.ఆరు లక్షలు ఖర్చు చేసి ఒక్కో ఫ్లాటును 325 స్క్వేర్ ఫీట్‌లలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏ స్థాయిలో అవినీతి జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. మంత్రి వెంట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖజానాకు రూ.43 కోట్ల నష్టం.. ఇద్దరి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి




బుధవారం నల్గొండ మండలంలోని దోమలపల్లి గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ పవార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల మేర నష్టం కలిగించిన ప్రధాన నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు విచారణలో తేలడంతో వీరిద్దరిపై నల్గొండ రూరల్, చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

# కాకతీయ వనవిహార్‌ను సందర్శించిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు





**●సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అడవుల పై అవగాహన కల్పించారు**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్ ను శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామానికి చెందిన విద్యార్థులు వనవిహార్‌లో ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వనవిహార్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు అడవుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అడవులు సమృద్ధిగా ఉండటం వల్ల అడవి జంతువులు ప్రజల్లోకి రాకుండా తమ నివాస ప్రాంతాల్లోనే సురక్షితంగా ఉంటాయనితెలిపారు. వనవిహార్‌లో ఉన్న ఔషధ మొక్కల గురించి వివరించి, చెట్ల పెంపకం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి, సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ అడవులను కాపాడాల్సిన బాధ్యత ఉందని హితవు పలికారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వనవిహార్‌లో అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలుతీసుకుంటున్నామని తెలిపారు. అలాగే వనవిహార్‌ను సందర్శించే వారు అగ్ని సంబంధిత వస్తువులను లోపలికి తీసుకురావద్దని సూచించారు. భవిష్యత్తులో వనవిహార్‌ను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంపత్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉదయ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, ఇంచార్జ్ రజిత పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తు తరాలకు పర్యావరణంపై బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ విద్యా విహారాన్ని నిర్వహించినట్లుఉపాధ్యాయులు తెలిపారు.

# మొయినాబాద్ మండలంలో వాటర్ ఎయిడ్ సంస్థ చేయూత: భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్

మొయినాబాద్ శ్రీరామ్ నగర్ పర్యావరణ పరిరక్షణ మరియు భూగర్భ జలాలు అంతరించిపోకుండా కాపాడడమే లక్ష్యంగా వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ శ్రీరామ్ నగర్ గ్రామంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భూగర్భ జల మట్టం పడిపోకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో బోర్లు వేయడం ద్వారా నీటి నిల్వలను పెంచే ప్రయత్నం చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో భూగర్భ పొరల పరిశీలన

బోర్ల తవ్వకం సమయంలో వెలువడిన మట్టి మరియు రాతి నమూనాలను పరిశీలించగా, భూగర్భంలో వివిధ దశల్లో ఉన్న పొరల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:





0-15 అడుగులు: ఎర్ర మట్టి
15-35 అడుగులు: గోధుమ రంగు మట్టి
35-70 అడుగులు: తెల్ల రాయి
70-95 అడుగులు: తిరిగి గోధుమ రంగు మట్టి పొర
95-110 అడుగులు: తెల్ల రాయి
110-125 అడుగులు: గట్టి రాయి
125-140 అడుగులు: ఇసుక పొర

ఇక్కడే మొదటిసారిగా నీటి జాడ కనిపించినట్లు రికార్డు చేశారు.



**పాల్గొన్న ముఖ్యులు**

ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ గ్రామ సర్పంచ్ గీత మహిపాల్, సెక్రటరీ నరేష్ గౌడ్, మరియు వార్డు సభ్యులు కీర్తి ప్రవీణ్, మాధవి భరత్, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు. వాటర్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ పనులు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాండు, వెంకటేష్ మరియు ఇతర యువకులు చురుగ్గా పాల్గొన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించడానికి మరియు వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడానికి ఇలాంటి స్వచ్ఛంద సంస్థల కృషి ఎంతో అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

# పసికందును తొక్కి చంపిన వారిని కఠినంగా శిక్షించాలి.

**●మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

ఆశ్వాపురంలో మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు జెట్టి సురేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర జాతరలో దైవ దర్శనానికి వచ్చిన వారిని కులం పేరుతో దూషించి బండ బూతులు తిడుతూ అగ్రకులాల ఆధిపత్యాన్ని చలయించి విచక్షణ రహితంగా కొట్టి, పసికందు ప్రాణం తీసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాల జేఏసి తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,దళిత కోడలును తెచ్చుకున్నందుకు సామాజిక బహిష్కరణ దాడులు గుడిలోకి రావాలంటే డబ్బులు కట్టాలంటూ అగ్రకులాల పెద్దలు అడిగారు. ఎందుకు డబ్బు చెల్లించాలని ప్రశ్నించినందుకు ముకుమ్మడి దాడి చేశారు,కాపాడమని కనికరించమని వేడుకున్న కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కినారు ఆ పసికందు ఆస్పత్రిలో మూడు రోజులు పాటు విలవిలలాడి కన్ను మూసింది ఎవరైతే అగ్రకులాల పెత్తందారులు దైవ దర్శనానికి వచ్చిన వారిపై దాడి చేసిన దోషను ఒక్కరిని కూడా వదలకుండా చట్టపరమైన చర్యలు తీసుకోని రిమాండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రకుల పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం తక్షణమే వారిపై కఠిన నిర్ణయం తీసుకోవాలని మాల జేసి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు. జూపల్లి ధృవకుమార్ చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీత కర్కనాగరాజుని అభినందించిన బండి రమేష్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26

కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 అందుకున్న సందర్భంగా బుధవారం రోజున కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండిరమేశ్ ని మర్యాద పూర్వకంగా ఆంజనేయనగర్ లో ఉన్న హేమదుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్క నాగరాజుని అభినందించారు. దేశరాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకొవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ సర్వీస్ మరియు ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగిరీ లో ఎంపికయ్యారని వారు తెలిపారు. సామాజిక కార్యక్రమాలు మరియు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలి వారు నాగరాజు కి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్కపెంటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, తూము మనోజ్ కుమార్ , సంజీవరావు,సతీష్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నంబర్ 1007 లో అక్రమ నిర్మాణాలు ఆపండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26

కూకట్పల్లి నియోజకవర్గంలో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కూకట్పల్లి గ్రామ సర్వే నంబర్ 1007 లో గల భూముల్లో కోర్టు కేసులు నమోదయ్యి స్టేటస్ కో ఉత్తర్వులు ఉన్నాయని అయినా కూడా అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మునిసిపల్ కమిషనర్ సృజన ని కలిసి కోరారు. మునిసిపల్ అనుమతులు లేకుండా ఏకంగా షెడ్ లను, హోటళ్లను, టిఫిన్ సెంటర్లను నిర్మిస్తున్నారని, అటు కోర్టు ఉత్తర్వులను ఇటు సీఎంసీ నిబంధలను ఉల్లంఘించి చేపట్టే నిర్మాణాలపై సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు దళారులు అక్రమాలకు పాల్పడుతూ అటు ప్లాట్ల యజమానుల వద్ద ఇటు వ్యాపారస్తుల వద్ద లక్షల్లో డబ్బులు దండుకొని మునిసిపల్ అధికారులను మేనేజ్ చేసి కూల్చివేతలు చేపట్టకుండా చూస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.



## కోతులనడుమ గ్రామం బీసీ కాలనీలో మినీవాటర్ ట్యాంక్ శంకుస్థాపన

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25(జనసముద్రం)

కోతులనడుమ గ్రామం బీసీ కాలనీలో మినీ వాటర్ ట్యాంక్‌కు ముగ్గు పోయడం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరచే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా లింగయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అందిస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ దొంద్ర శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి లావణ్య కూడా మాట్లాడుతూ..ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, వార్డ్ మెంబర్లు ఎర్రోళ్ల చైతన్య, పల్లె రాకేష్, పుష్ప, హైమావతి, కీర్తనతో పాటు ఇతర నాయకులు శ్రీపతి, రవీందర్, దేవేందర్ రావు, ఎర్రయ్య, రవి, సంపత్, తిరుపతి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# దామెర గ్రామంలో దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్





**●ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్, సిబ్బందిని అభినందించిన సిఐ పులి రమేష్**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25: (జనసముద్రం)

దామెర గ్రామంలో పిబ్రవరి తేదీ 18-02-2026న పట్టపగలు జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దామెర గ్రామానికి చెందిన ఆవుల సంపత్ (తండ్రి: చేరాలు) ఇంటికి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి నగదు అపహరించారని ఫిర్యాదు చేయడంతో ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా 24-02-2026 సాయంత్రం ఎల్కతుర్తి పీహెచ్‌సీ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఎఫ్‌జెడ్ బైక్‌పై అనుమానాస్పదంగా పారి పోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బెల్లి సందీప్ (దమ్మన్నపేట గ్రామం, వర్ధన్నపేట మండలం)గా గుర్తించారు. దామెరలో జరిగిన దొంగతనం నేరాన్ని అతను ఒప్పుకున్నాడు. నిందితుని వద్ద నుంచి రూ. 47,000 నగదు మరియు నేరానికి ఉపయోగించిన ఎఫ్‌జెడ్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దొంగను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ బి. విటల్ రావు, కానిస్టేబుల్లు బక్కయ్య, రంజిత్, సుమన్, అఖిల్‌లను సీఐ పులి రమేష్ అభినందించారు.

# మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావుకు కు ఆత్మీయ పౌర సన్మానం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26

కూకట్పల్లి కేపిహెచ్బి డివిజన్ 4వ ఫేస్ లోని సిద్ధి వినాయక దేవాలయం నందు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు కి 4వ ఫేస్ మహిళా మండలి సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆత్మీయ పౌర సన్మానం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులతో ఆశీర్వాదం అందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో కార్పొరేటర్ గా ఉన్న పదేళ్ల కాలంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని భవిష్యత్తులో కూడా అందరం కలిసికట్టుగా. పనిచేసి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మహిళలు ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# చిన్నారి మృతికి కారుకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

**●అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25(జనసముద్రం)

చిన్నారి మృతికి కారుకులైన వారిని వెంటనే శిక్షించాలని అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన ఈ దారుణ ఘటన మానవత్వాన్ని మట్టికరిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని ఎంతటి ప్రభావశీలులైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# వల్భాపుర్ గ్రామ కల్లు గీత సహకార సంఘం అధ్యక్షుడిగా చిర్ర చక్రపాణి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**●ఎన్నికల అధికారి రావుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామ కల్లు గీత సహకార సంఘం ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఎన్నికల అధికారి రావుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా చిర్ర చక్రపాణి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా చిర్ర రవీందర్ గౌడ్, క్యాషియర్‌గా మామిడి సారంగపాణి గౌడ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు అభినందించారు. సంఘ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, పారిశ్రామిక పురోగతికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.



# రాణిగంజ్ డిపోలో అన్‌క్లెయిమ్డ్ పార్సిళ్లకు వేలం : 30% వసూలు ప్రాతిపదికన విక్రయం

సికింద్రాబాద్

25 ఫిబ్రవరి జనసముద్రం న్యూస్

టిఎస్‌ఆర్టిసి రాణిగంజ్ డిపో కార్గో పార్సిల్ విభాగంలో గడువు ముగిసినా తీసుకెళ్లని అన్‌క్లెయిమ్డ్ పార్సిళ్లను వేలం ద్వారా విక్రయించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఈ వేలంపాట ఈ నెల 28వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాణిగంజ్ డిపో ఆవరణలో నిర్వహించబడనుంది. వివిధ రకాల సరుకులతో కూడిన పార్సిళ్లు 30 శాతం వసూలు ప్రాతిపదికన వేలం వేయబడనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వేలంపాటలో పాల్గొనదలచిన వ్యాపారులు, ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయానికి హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.



# హలో ఆదివాసి ఛలో గుండాల ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి.

**●అశ్వాపురం తుడుందెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ఆదివాసి భవన్ వేదికగా అశ్వాపురం మండల ఆదివాసి తుడుం దెబ్బ అధ్యక్షులు తెల్లం శ్రీను ఆధ్వర్యంలో ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రచార పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గుండాలలో రాష్ట్ర స్థాయిలో సదస్సు నిర్వహించబడుతుందని మహిళలు బారిస్థాయిలో యువత పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఆదివాసీ మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం. భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధనల ద్వారా



స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి మరో ప్రక్క భారత రాజ్యాంగం ఆడ మగా సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది ఏజెన్సీ ప్రాంతాల్లో వేల సంవత్సరాలుగా వస్తున్న పాతకాలపు ఆలోచనల వల్ల కొడుకులు కూతుళ్ల మధ్య తేడాలు చూపిస్తున్నారు ఆడపిల్లలు పెళ్లి అయిన తర్వాత అత్తారింటికి వెళ్తారని కొడుకులైతే వంశం పేరు నిలబడతారని సంపాదించిన ఆస్తికి వారసులు అవుతారని వృద్ధాప్యంలో బాధ్యత సేపడతారని చచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారు అన్న పాతకాలపు విశ్వాసం తల్లిదండ్రులలో నరనరా న జీవించుకున్నది ఆడపిల్లల విద్య బుద్ధులపై ఖర్చు పెడితే దండగని మహిళలను రెండవ తరగతి మనిషిగా చూస్తూ తల్లిదండ్రులు ఆడపిల్లలను ప్రాథమిక విద్య వరకు చదివించి చదువు మాన్పిస్తున్నారు మగవారితో సమానంగా పోడు కొట్టడం వరి నాట్లు వేయడం కలుపు తీయడం కోతలు కోయడం మిర్చి తోట పనులకు వెళ్లడం వివిధ రకాల వ్యవసాయ పనులు చేయించడం ఉపాధి హామీకి పనికి పంపడం అన్ని రకాల పనులను చేయిస్తున్నారు బాల్య దశలోనే పెళ్లి చేసే అత్తవారింటికి పంపించడం జరుగుతున్నది అని మాట్లాడారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి సమాజంలో ఉన్న ఇన్ని సమస్యలను రుగ్మతలను తొలగించాలంటే ఆదివాసి మహిళలు సంఘటితమై చైతన్య శక్తిగా ఎదిగి ఆదివాసి సమాజాన్ని మార్చవలసిన అవసరం ఉన్నదని అశ్వాపురం ఆదివాసీ మహిళా శక్తులకి ఈ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండలంలోని ఆదివాసి పెద్దలు బోడిక వెంకటేశ్వర్లు, మాడే కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు కల్లూరి నరసింహారావు ఉపాధ్యక్షులు తో కలచంద్రశేఖర్ జేఏసీ సభ్యులు చింత వెంకటేశ్వర్లు చాప ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక -- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం**

జాతీయ పంచాయతీ అవార్డులు 2023--24లో భాగంగా పచ్చదనం--పరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, బహిరంగ విసర్జనకు చేయరాదు అని గ్రామస్థులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్



ఆదేశించారు. డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు, మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో, ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామ లైబ్రరీలో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల వెంట ఉన్న గుంటలను సరిచేయడానికి అవసరమైన రోలర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పరిరక్షణ, మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, శిక్షణ డి పి ఓ అనూష, ఎంపీడీవో అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్, డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి

**చింతపల్లి ఫిబ్రవరి 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

అనారోగ్యంతో మరణించిన ఐతమోని సత్తయ్య మృతదేహానికి తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో ఎలాంటి సహాయం అవసరమైనా తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దాసరి



శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, కాంగ్రెస్ పార్టీ



నాయకులు నేలపట్ల మురళి, గుణమోని శ్రీనివాస్, గంటల నరేష్, ఐతమోని వెంకటయ్య, సందే బిక్షం, ఐతామోని భరత్ తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీలకు నమోదు ప్రారంభం

**●ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25 (జనసముద్రం):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో మహా క్రీడా మహోత్సవం నిర్వహించబడుతోంది ఇందులో భాగంగా హుస్నాబాద్ అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీలు మార్చి 1 నుండి 3 వరకు హుస్నాబాద్ ప్రభుత్వ క్రీడా మైదానంలో జరగనున్నాయి. ఈ పోటీలలో కబడ్డీ, వాలీబాల్, హాకీ, కోకో మరియు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించబడతాయి. ఎల్కతుర్తి మండలం




నుండి పాల్గొనదలచిన క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ లోపు తమ జట్ల వివరాలతో నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. 28వ తేదీన డ్రా తీసి మ్యాచ్ షెడ్యూల్ ప్రకటించనున్నారు. అసెంబ్లీ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లు మార్చి 5 నుండి 7 వరకు జరిగే పార్లమెంటు స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. పార్లమెంటు స్థాయి పోటీలలో గెలుపొందిన జట్లకు మార్చి 8న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేయబడతాయి. ఈ పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, వయస్సు పరిమితి లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ 9704646902,చదిరం రాకేష్ 9866126897,ఎం. తిరుపతి 9381130846, ఈ నెంబర్లను సంప్రదించాలని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బీజేపీ మండల అధ్యక్షులు తెలియచేశారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షల కార్యాచరణ ఖరారు,

**●మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 25, 2026 :**

10వ తరగతి వార్షిక పరీక్షల కార్యచరణ ఖరారు అయిందని మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం॥ ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు మంచిర్యాల జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి,





**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 25, 2026 : మంచిర్యాల**

జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వేంపల్లి ప్రాంతంలోని ఎస్. ఆర్. ఆర్. కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు మంచిర్యాల జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ని 36 వార్డులలోని 104 కాలనీలలో పదిరోజులు గా టీపీజేఏసీ, జేఏసీ, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ పీవైఎల్ తదితర ప్రజా సంఘాల ఆద్వర్యంలో సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ప్రధానంగా శివారు కాలనీలు, విలీన గ్రామల సమస్యలు పట్టణంలో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రజలనుండి సేకరించి గుర్తించడమైనది, ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్ ల నిర్మాణం, నీటి ఎద్దడి, వీది లైట్లు, పారిశుధ్య నిర్వహణ, స్మశాన వాటికల నిర్మాణం, గ్రీన్ పార్కుల అభివృద్ధి, పాతబజారులో గ్రంధాలయం, కూరగాయల మార్కెట్ ఏర్పాటు, గాంధీపార్క్ లోని కూరగాయల మార్కెట్ ను నూతంగా నిర్మించిన ఇంటిగ్రే టెడ్ మార్కెట్ లో కి తరలించుట, ఆఫీసర్స్ క్లబ్ స్థలాన్ని స్వాధీన పరుచుకొని అభివృద్ధి పరుచుట, అండర్ డ్రైనేజీల నిర్మాణం, రింగ్ రోడ్డు నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ కొరకు అదనపు సిబ్బందిని నియమించుట



సమస్యలను ఆయా కాలనీల ప్రజల నుండి తెలుసుకుని ఒక నీవేధిక తయారు చేయడం జరిగింది, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సమస్యలతో రూపొందించిన నివేధికను మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ కి, కమీషనర్ కి, వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య గారలకు అందజేసి సత్వరమే పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడమైనది,

అందజేసిన వారిలో ఆయా భాద్యులు మైస శ్రీనివాసులు, డా. డోలి సత్యనారాయణ, గుగ్గిళ్ల పీరయ్య,పిల్లి సుధాకర్,సోమ విష్ణువర్ధన్, గుజ్జు దేవేందర్, బుర్ర గోవర్ధన్,షేక్ జానీ,హలవత్ లింగ్యా, సామ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దూరం అయిన స్నేహాన్ని కలిపిన మధ్యవర్తిత్వం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

మహబూబాబాద్ జిల్లాలో

డబ్బు వివాదం స్నేహితులను విడదీయగా, ఐదేళ్ల తర్వాత మధ్యవర్తిత్వం మళ్లీ వారిద్దరిని కలిపింది. ఆసక్తికరమైన కేసులో వివరాలిలా ఉన్నాయి. గేట్ కారేపల్లి దుబ్బ తండా కు చెందిన నునావతు చిట్టిబాబు డోర్నకల్ కి చెందిన పోటు వెంకటరమణ స్నేహితులు. ఈ క్రమంలో తన కుటుంబ అవసరాల నిమిత్తం చిట్టిబాబు వెంకటరమణ వద్ద 2020 సంవత్సరంలో 4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అయితే అనుకున్న విధంగా సమయానికి అప్పు తిరిగి చెల్లించకపోవడంతో వెంకటరమణ డబ్బు కోసం ఒత్తిడి చేశాడు. దీంతో ఆగస్టు 2021లో చిట్టిబాబు అసలు మరియు వడ్డీ కింద ఐదు లక్షల రూపాయలకి చెక్కు జారి చేశాడు. అయితే ఖాతాలో తగినంత నిల్వ లేకపోవడంతో చెక్కు చెల్లింపబడలేదు. దీంతో వెంకటరమణ చిట్టి బాబుపై మహబూబాబాద్ క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఏ . కృష్ణతేజ్ ఈ




వివాదాన్ని మధ్య వర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్య వర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాది బి .కృష్ణ ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహన కల్పించారు. అవగాహన ద్వారా అంగీకారం కుదరటంతో చిట్టిబాబు మొత్తం మూడు లక్షల రూపాయలు వెంకటరమణకు చెల్లించాడు. దీంతో మధ్యవర్తిత్వం ద్వారా ఇరువురు స్నేహితులు మళ్లీ ఒక్కటయ్యారు. మధ్యవర్తిత్వ కార్యక్రమంలో విరుపక్షాల న్యాయవాదులు జి. వై. గిరి, బి. చక్రవర్తి లో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్ ):**

నేటి నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా చొప్పదండి మండలానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. మీరు కష్టపడి చదివిన పాఠ్యాంశాలను ఇష్టంతో, ధైర్యంగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఈ పరీక్షలు పునాది వంటివని, అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, వారి కలలను నిజం చేయాలని కోరారు.



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

# రాంప్ ద్వారా మహిళలకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణ మద్దతు,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 25, 2026 :

రాంప్ మహిళా త్వరణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎం. ఎస్. ఎం. ఈ. లకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణం మద్దతును అందించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య లతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళ వ్యవస్థాపకులకు ఐ టి ఈ – సి విభాగం, వీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, భారత ఎంఎస్ఎమ్ఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో రాంప్ ద్వారా మహిళల నేతృత్వంలోని సంస్థలు, ఎంఎస్ఎమ్ఈ నిర్మాణాత్మక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. 2 సంవత్సరాల ఈ కార్యక్రమం ఎంపిక చేసిన మహిళా వ్యవస్థాపకులకు వ్యాపార వృద్ధిని వేగవంతం చేసేందుకు, వారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం అందిస్తుందని తెలిపారు. వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, తయారీ, హస్త కళలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలోని సంస్థలు, వ్యాపార నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి అభివృద్ధి, వైవిధ్యీకరణ, బ్రాండింగ్, మార్కెట్





ఆక్సెస్, క్రెడిట్ లింకేజ్ లకు నిపుణుల మార్గదర్శకత్వంలో మద్దతు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నాన్ ఫామ్ సారయ్య, వి హబ్ సంచాలకులు జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఉషా, డా. సల్మాన్, అబిద్, శ్రీకర్, ఈ డి సి ప్రశాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 25, 2026:

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, మహాత్మ జ్యోతిబాపూలే అధికారి శ్రీధర్ లతో కలిసి సంక్షేమ శాఖల వసతి గృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం తయారీ సమయంలో వంట చేసేవారు శుభ్రత నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నోడల్ అధికారులు, జిల్లా అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఏ జిల్లాలో లేనివిధంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అన్ని గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వసతి



గృహాలలో చదువుతున్న విద్యార్థులు బయటి ఆహారం తినకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పరీక్షల సమయం అయినందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్/మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉత్తమ ఫలితాల సాధన దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో విద్యార్థులకు సహాయం చేయాలి తుపాకుల జనార్ధన్ పిలుపు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మల్కాజిగిరి నేరేడ్ మెట్ , పరీక్షల సీజన్ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని 140వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు తుపాకుల జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గంలో విద్యార్థులు ఎవరైనా లిఫ్ట్ లేదా డ్రాప్ కోరితే స్థానికులు, వాహనదారులు సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని ఆయన కోరారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతి నిరాకరించే పరిస్థితులు ఉన్నందున సమయపాలన అత్యంత



కీలకమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ధైర్యం చెప్పడం, సమయానికి కేంద్రాలకు చేరుకునేలా చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు.“ మన చిన్న సహాయం ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగలదు. పరీక్షల కాలంలో సేవాభావంతో ముందుకు వచ్చి విద్యార్థులకు తోడ్పాటు అందిద్దాం” అని తుపాకుల జనార్ధన్ పిలుపునిచ్చారు.

మల్కాజిగిరి డివిజన్ ప్రజలు విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఆదర్శంగా నిలవాలని కోరారు .

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ విజేతలను అభినందించిన

**●జిల్లా ఎస్పీ డా. శబరీష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబాబాద్ జిల్లా హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 లో మహబూబాబాద్ జిల్లా పోలీస్ సిబ్బంది విశేష ప్రతిభ కనబరచి పలు పతకాలు సాధించిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ విజేతలను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పతక విజేతలకు శాలువాలు కప్పి, ప్రశంసాపత్రాలు అందజేసి వారి ప్రతిభను కొనియాడారు. ఈ క్రీడా పోటీలలో మహబూబాబాద్ జిల్లా నుండి క్రింది అధికారులు, సిబ్బంది పతకాలు సాధించారు:

ఎం. శ్రీనివాస్,డిఎస్పీ (ఏ.ఆర్ ) లాన్ టెన్నిస్ టీమ్ ఈవెంట్ స్వర్ణ పతకం

విజయ్ ప్రతాప్, డిఎస్పీ (ఏ.ఆర్ ) లాన్ టెన్నిస్ టీమ్ ఈవెంట్ స్వర్ణ పతకం



ఎం. లింగన్న, పీసీ 42 కి.మీ ఫుల్ మారథాన్ స్వర్ణ పతకం , క్రాస్ కంట్రీ ఇండివిద్యువల్ ఈవెంట్ రజత పతకం బి. గణేష్, ఏ.ఆర్.పీ.సీ ఆర్మ్ రెజ్లింగ్ కాంస్య పతకం బి. సౌభాగ్య, మహిళా పీసీ జిమ్నాస్టిక్స్ ఫ్లోర్ స్వర్ణ పతకం , ట్రెడిషనల్ యోగా కాంస్య పతకం ఎ. ఉమా రాణి, మహిళా పీసీ క్రాస్ కంట్రీ టీమ్ ఈవెంట్ స్వర్ణ పతకం , ఖో–ఖో కాంస్య పతకం జి. రజిని, మహిళా పీసీ రిథమిక్ పేర్ యోగా కాంస్య పతకం , ఖో–ఖో కాంస్య పతకం ఎం. సంజీత, మహిళా పీసీ ఆర్టిస్టిక్ సింగిల్ యోగా కాంస్య పతకం కె. అనూష, మహిళా పీసీ ఖో–ఖో మహిళల విభాగం కాంస్య పతకం ఎల్. దివ్య, మహిళా పీసీ ఖో–ఖో మహిళల విభాగం కాంస్య పతకం బి. సౌజన్య, మహిళా పీసీ.ఖో–ఖో మహిళల విభాగం.కాంస్య పతకం

ఈ క్రీడా పోటీలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ సిబ్బంది మొత్తం 6 స్వర్ణ పతకాలు, 3 రజత పతకాలు, 10 కాంస్య పతకాలు సాధించి మొత్తం 19 పతకాలు గెలుచుకుని జిల్లా ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 లో మహబూబాబాద్ జిల్లా పోలీస్ సిబ్బంది సాధించిన విజయాలు గర్వకారణమని తెలిపారు. విధి నిర్వహణతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబరచడం పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక మరియు మానసిక దృఢత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని విజేతలను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సన్మానం

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

హుజూర్నగర్ లోని పదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రణబోతు పద్మా రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్లుగా ఎన్నికైన 8 9 10 11 వార్డులకు చెందిన కోల ఉదయభాను, బుల్లెద్దు ధనమ్మ,చనగాని సైదులు, పులిచింతల



వెంకటరెడ్డి,లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలన్నారు. కార్యక్రమంలో కె,నాగేశ్వరరావు, జడ శ్రీనివాసు, కోటయ్య,



వెంకటేశ్వర్లు, జైలు, అభి, లింగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఆడపిల్ల జన్మోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబాబాద్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం డి హెచ్ ఈ డబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాంగణంలో “ఆడపిల్ల జన్మోత్సవ వేడుకలు” ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఐ.సి.డి.ఎస్ సీడీపీఓ శిరీష అధ్యక్షత వహించగా, జిల్లా సంక్షేమ అధికారి సబితా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సబితా మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో ఆడపిల్లల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లను రక్షించడం, చదివించడం మరియు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. ఆడపిల్ల జననాన్ని ఆనందంగా జరుపుకోవడం సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను “బేటి బచావో బేటి పడావో” కిట్ మరియు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు, కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్ట్ అరుణ మరియు ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల పట్ల గౌరవం, రక్షణ మరియు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. జరిగింది.

# ఇంటర్ పరీక్షల నేపథ్యంలో చింతపల్లిలో కఠిన భద్రతా చర్యలు





**●పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల సెక్షన్ 144 అమలు**

చింతపల్లి, ఫిబ్రవరి 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అమలు చేస్తున్నారు. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థుల భద్రత, పరీక్షల సజావుగా నిర్వహణను దృష్టిలో ఉంచుకుని కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల రాకపోకలను నియంత్రిస్తూ, పరీక్ష కేంద్రాల వద్ద గుమిగూడే వారిని చెదరగొడుతున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. అదనంగా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించి నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంతో పాటు హాల్ టికెట్, గుర్తింపు పత్రాలు వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే విధంగా కట్టుదిట్టమైన బందోబస్తు కొనసాగుతుందని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**●జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25

మహబూబబాద్ జిల్లా

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలనీ, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలుగా, భవితకు బంగారు బాట వేసే నిధి గ్రంథాలయాలు మాత్రమే. విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు ,ఉన్నంత శిఖరాలు అధిరోహించవచ్చు, ఉన్నంత లక్ష్యాలు సాధించవచ్చు. కాబట్టి జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసిన గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అని



అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టీ శ్రీలత, జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, రెవిన్యూ ఆఫీసర్ రఘు,, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కేసముద్రం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఆకుల కిషోర్, డిపిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

**● రెండు రోజుల్లో గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల**

**● యేసంగిలో పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు తాగునీరు అందించి కాపాడుకుంటాం**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి నియోజకవర్గంలో రైతులు సాగుచేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటి విడుదల చేయడానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల్లో వరద కాలువ నీటిని విడుదల చేసి పంటలకు సాగునీరు అందిస్తామని అధికారులు



ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని, చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గుంటకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని వాటర్ హబ్ గా మార్చుతామని తెలిపారు.

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 25, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్, సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

# ఇసుక కొరతతో అల్లాడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు....

- ●అశ్వాపురంలో ఇసుక సొసైటీలు ఉన్న స్థానికులకు ఇసుక అందని ద్రాక్షే...
- ●పక్క రాష్ట్రాలకు, జిల్లాలకు ఇసుక అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న గుత్తేదారులు...
- ●స్థానిక ఇసుక సొసైటీలను రద్దు చేసి ఇసుక కొరత తీర్చాలని కలెక్టర్ కు, స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయనున్న స్థానిక ప్రజలు..





జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సొమ్మొకడిది సోకొకడిది అనే సామెత అశ్వాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భవన నిర్మాణాలు చేపట్టే వారికి సరిగ్గా సరిపోతుంది అంటే అతిశయోక్తి కాదు. చెంతనే గోదావరీ ఉన్న, ప్రభుత్వ అనుమతితో అశ్వాపురం మండలంలోని బట్టీల గుంపు,రామాపురం గిరిజన ఇసుక సొసైటీల ద్వారా పగలు రాత్రి తేడా లేకుండా యదేచ్ఛగా సరైన అనుమతులు లేకుండా పక్క రాష్ట్రాలకు జిల్లాలకు ఇసుకను తరలిస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు ఇసుక కాంట్రాక్టర్లు. అశ్వాపురం మండలంలో స్థానికంగా ఉంటున్న వారికి ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న, సంబంధిత రెవిన్యూ అధికారులు, ఇసుక కొరత తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో, స్థానిక ప్రజలు రెవెన్యూ శాఖపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మా దగ్గరి ఇసుకను ఇతర రాష్ట్రాలకు జిల్లాలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారే మా అవసరాలు మీకు కనపడవా అని స్థానిక ప్రజలు బహిరంగంగానే దూషిస్తున్నారు. ఇసుక కాంట్రాక్టర్లతో రెవెన్యూ, మైనింగ్ పంచాయతీరాజ్, శాఖల అధికారులు చేతులు కలిపి ఇసుక కృత్రిమ కొరత సృష్టించి సామాన్యులకు ఇసుక అందకుండా చేస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అశ్వాపురం మండలంలో భారీ స్థాయిలో వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలిస్తూ దందాకు పాల్పడుతూ, స్థానిక ప్రజల ఇసుక అవసరాలను గుర్తించకుండా వారి ఆగ్రహానికి గురి అయ్యే విధంగా ఇక్కడి సహజ వనరులను కొల్లగొడుతున్న కాంట్రాక్టర్లను ఇసుక ర్యాంపులను, అడ్డుకుంటామని స్థానికులకు ఇసుక వెంటనే అందించే ఏర్పాటు చేయాలని రెవిన్యూ శాఖను తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఇసుక ఆన్లైన్లో బుక్ చేసుకోవడానికి ట్రాక్టర్ చార్జీలు లోడింగ్ చార్జీలు కలిపి 3 నుంచి నాలుగు వేల రూపాయలు ఖర్చు అవుతుందని, 1000 నుంచి 1200 కు దొరికే ఇసుక 4000 రూపాయలు ఖర్చు చేసి ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలని ప్రజలు సంబంధిత శాఖల అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ఇసుక అందుబాటులో లేక అశ్వాపురం మండల వ్యాప్తంగా ఇల్ల నిర్మాణాలు నెమ్మదించడంతోపాటు కొన్ని ఇండ్లు ఆగిపోయాయి. వెంటనే స్థానికులకు ఉపయోగపడని అశ్వాపురం మండలంలోని ఇసుక సొసైటీలను రద్దుచేసి స్థానికులకు ఇసుక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేను కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.

# హుజూర్నగర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

- డ్రైవర్ వృత్తి కష్టతరమైన పని.
- రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి.
- ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలనేది లిఅరైవ్ అలైవ్ ఉద్దేశ్యం.
- పోలీస్ సామాజిక సేవగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరం.
- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న 500 లకు పైగా వివిధ వాహనాల డ్రైవర్లు.
- పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు, కంటి అద్దాల ఉచిత పంపిణీ.
- అరైవ్ అలైవ్ భద్రత మహా ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుంది





జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్ .

సూర్యాపేట జిల్లా.. హుజూర్నగర్ టౌన్..తేది:25.02.2026.

... కె.నరసింహా ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసు డిజిపి గారు ప్రారంభించిన 'ఆరవ్ అలైవ్' మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణ హాల్ నందు ఏర్పాటుచేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని బుధవారం రోజున జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయలేకపోతున్నారని ఎస్పి అన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి గారి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణంలో సర్కిల్ పోలీసుల అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, లైన్స్ క్లబ్ డాక్టర్లు, స్థానిక కంటి ఆసుపత్రుల డాక్టర్ల సహకారంతో ఈరోజు పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించాం అని తెలిపారు.రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించడం. రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకము, ప్రతి వహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నదిప్తే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జ× చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్ఐ మోహన్ బాబు, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాలకవీడు ఎస్ఐ కోటేష్, హుజూర్నగర్ ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జిలానీ, డాక్టర్లు నాగేందర్, స్థానిక కంటి అస్పటల్ డాక్టర్ ప్రవళిక, లైయన్స్ క్లబ్ డాక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# మౌనిక మృతి కేసుపై ఆగ్రహించిన బీఆర్ఎస్ నేత మల్లోజు జగన్ చారి

- ●పారదర్శక దర్యాప్తు, నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్

చింతపల్లి, ఫిబ్రవరి 25:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి




నాగర్ కర్నూల్ లో చోటుచేసుకున్న మౌనిక మృతి ఘటనపై చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లోజు జగన్ చారి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఈ ఘటన సమాజాన్ని కలచివేసిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఘటనపై సంబంధిత అధికారులు ప్రారంభ దశ నుంచే గంభీరంగా స్పందించి ఉండాల్సిందని, నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజల్లో అనుమానాలు పెరిగాయని విమర్శించారు. దర్యాప్తు పారదర్శకంగా, వేగవంతంగా సాగాలని, ఎటువంటి ఒత్తిళ్లు లేదా రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా అసలు నిజాలు వెలికితీయాలని పోలీస్ శాఖను కోరారు.

బీసీ వర్గాలకు చెందిన యువతిపై ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళనకరమని, బలహీన వర్గాల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమానికి కూడా సిద్ధమని హెచ్చరించారు.నిందితులు ఎవరైనా సరే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువత సంఘాలు సంఘీభావం వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం పెద్ద కురుమ పల్లి గ్రామ శివారు ప్రాంతంలో గల జంగముని కుంట ప్రక్కన ఎస్సారెస్పీ కెనాల్ లో ఈరోజు గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. వయసు సుమారు 40 నుండి 50 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, డెడ్ బాడీ గుర్తు తెలియని విధంగా ఉబ్బి ఉంది, తలపై తెల్ల వెంట్రుకలు, ఒంటిపై గ్రీన్ కలర్ గీతలు గల షర్ట్ ఒకటి, ఎరుపు రంగు టీ షర్ట్ మరొకటి, లైట్ క్రీం కలర్ ఆఫ్ టీ షర్ట్ ఇలా మూడు షర్టులు ధరించి ఉన్నాడు. అలాగే మూడు పాంట్స్ ధరించి వున్నాడు అందులో ఒకటి



జీన్స్ షార్ట్ నెక్కర్ , నలుపు రంగు ప్యాంటు మరొకటి లోయర్ ధరించి వున్నాడు. నడుముకు వివిధ రకాల తాడులు ధరించి ఉన్నాడు. ఇతని వేషధారణ బట్టి మతిస్థిమితం లేకుండా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామ పాలనా అధికారి రమేష్ గారి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. పైన తెలిపిన డెడ్ బాడీ వివరాలు తెలిసిన వారు 8712670766, 9440501014 ఫోన్ నెంబర్స్ సంప్రదించవలసినదిగా చొప్పదండి పోలీసులకు తెలిపారు.

## షాద్‌నగర్‌లో అంగరంగ వైభవంగా 'ఆహా ప్రైవేట్ థియేటర్' తొలి వార్షికోత్సవం



షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్‌లో గల ఆహా ప్రైవేట్ థియేటర్ తొలి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగనూరు బస్వం వైస్ చైర్మన్ అందే మోహన్ హాజరయ్యారు. వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. థియేటర్ యజమాని లింగం రాథోడ్ పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, స్థానిక యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. లింగం రాథోడ్‌ను తమలో ఒకరిగా భావిస్తున్నామని, ఇలాగే వ్యాపారాల్లో మరింత అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో వ్యాపార సంస్థల పాత్ర ఎంతో కీలకమని, వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, శివ, సంతోష్, కృష్ణ మోహన్, అనిల్, శ్రీహరి, మల్లేష్, బాబు, వినోద్.మీడియా మిత్రులు కృష్ణ. మల్లేష్. సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు. వేడుకలు సంతోషోత్సాహాలతో ముగిశాయి....

## చేగుంట 3వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు:

డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం



మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వార్డు మెంబరు చిట్టబోయిన శ్రీ రమణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా వార్డులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ నేడు అధికారికంగా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వంశీ, శివలక్ష్మి, సాయిబాబా, రవి, మౌనిక, నాగరాణి, ఉదయ్ రాజ్ తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంలో భద్రతా లోపం -- నాలుగో అంతస్తు నుండి పడి కార్మికుడు మృతి

- ● గోవా కట్టెలు తొలగిస్తుండగా కాలుజారి కిందపడ్డ బశెట్టి రాజు (41)
- ● రక్షణ కిట్ లేకుండా పనులు నిర్వహించారనే ఆరోపణలు
- ● మృతదేహం గాంధీ ఆసుపత్రికి తరలింపు -- వారాసిగూడ పోలీసుల కేసు నమోదు
- ● అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



అక్రమ నిర్మాణంలో భద్రతా చర్యలు పాటించకపోవడంతో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు మరియు సహచర కార్మికుల వివరాల ప్రకారం, బశెట్టి రాజు (41) అనే కార్మికుడు నాలుగవ అంతస్తులో గోవా కట్టెలు తొలగించే పనిలో నిమగ్నమై ఉండగా కాలుజారి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కుప్పకూలిన రాజును సహచరులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం అక్రమంగా జరుగుతోందని, అవసరమైన అనుమతులు లేకుండానే పనులు కొనసాగిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఎత్తైన అంతస్తుల్లో పనిచేసే కార్మికులకు తప్పనిసరిగా ఇవ్వాల్సిన సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు, రక్షణ కిట్లు ఇవ్వలేదని చెబుతున్నారు. భద్రతా నిబంధనలు పూర్తిగా విస్మరించి పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.సమాచారం అందుకున్న వెంటనే వారాసిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామచంద్ర రెడ్డి తెలిపారు. ఘటనకు బాధ్యులెవరు, నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయా లేదా, భద్రతా చర్యలు ఎందుకు పాటించలేదన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని సీఐ రాజేందర్ గౌడ్ వెల్లడించారు.మృతుడు బశెట్టి రాజు కుటుంబానికి ఏకైక ఆర్థిక ఆధారం అని తెలిసింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు కుటుంబానికి ఆర్థిక సాయం అందించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.నగరంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,ఫిబ్రవరి,26,2026

# మేదావుల మౌనం సమాజానికి ప్రమాదమని అందుకే అన్నారు:ఆదివాసీపార్టీ



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరితేది25

అల్లూరి జిల్లా పాడేరు మేదావుల మౌనం సమాజానికి ప్రమాదమని అందుకే అన్నారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేసారు.భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్డ్ భూబాగంలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన హక్కులు, చట్టాలు సక్రమంగా ప్రభుత్వాలు అమలు చేయడంలేదు, ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించాల్సిన ఆదివాసీ మేధావులు మౌనంగా ఉండంతో ఆదివాసీ సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుంది.అడగవలసిన ఆదివాసీలు అడగకపోవడంతో కొంతమంది బోగసు గిరిజనులు పెద్ద మనుషులుగా అవతారమెత్తేస్తున్నారు.చట్టాల్ని తమ చుట్టాలుగా మార్చుకొంటున్నారు, మరికొంతమంది రాజకీయ నాయకులు ఆదివాసీ చట్టాలు, హక్కులు ఏమైపోయిన పర్వాలేదు,తమకు పదవులు వస్తే చాలు అనుకొంటున్నారు.చట్టాలు మీద సరైనా అవగాహనా లేని వారు చట్టసభలకు పంపించడం వల్ల కూడా తీవ్ర నష్టం జరిగింది.ఆదివాసీ ఎమ్మెల్యేలు ఆదివాసీలకన్నా ఆదివాసేతరులకే ఎక్కువగా ఉపయోగపడ్డారు.రాజ్యాంగంలో ఐదో, ఆరో షెడ్యూల్డులలో ఒక్క లైన్ కూడా ఆదివాసేతరుల కోసం వ్రాయలేదు, కానీ అనాధికారికంగా ఇక్కడ చట్టాల్ని ఉల్లంఘిస్తుంటే నాయకులు ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారు. బ్రిటిష్ ఇండియాలోనే భూబదాలయింపు నిషేధ చట్టం (ఎల్టీఆర్ ఏక్ట్)-1917 చేసారు.స్వతంత్ర భారత దేశంలో 1950 జనవరి 26న ఐదో షెడ్యూల్డ్,ఎల్టీఆర్ ఏక్ట్ లు 1/1959,1/1970 ఉన్నప్పటికీ ఆదివాసేతరులు యద్దేచ్ఛగా భూఅక్రమణలు చేస్తుంటే రాజకీయ పార్టీలు కానీ,ఆ పార్టీలలో ఉండే నాయకులు కానీ మాట్లాడకపోవడం దారుణం.ఆదివాసీలు సాగు చేసుకొంటున్న భూములు ఈ మధ్య కాలంలో రీసర్వేలో గిరిజనేతరుల పేర్లతో ఆన్ లైన్ అయిపోయాయి. ఇంకా ఎంతమంది భూములు ఇలా అవుతాయోనని ఆందోళన కలిగిస్తుంది.ఆదివాసీ మేధావులు ముఖ్యంగా ఉద్యోగులు అర్థం చేసుకొని నిజమైన పోరాటాలు చేసేవారికి అండగా ఉండాలని, మీకు కష్టాలు,ఇబ్బందులు ఉండవచ్చు అంతకంటే ఎక్కువగా ఆదివాసీ సమాజం ఇబ్బందిలలో ఉంది.ఆదివాసీసమాజాన్ని కాపాడుకోకపోతే మొత్తానికే నష్టం జరుగుతుంది.గతంలో పెద్దలు సరిగ్గా స్పదించకపోవడంతో ఇప్పుడు ఇబ్బందులు వచ్చాయి, ఇప్పుడు మనం స్పదించకపోతే భవిష్యత్ తరాలు అంటే అన్ని ఆదివాసీ వర్గాల పిల్లలకు నష్టం జరుగుతుంది. గతంలో బాగున్న వాళ్ళ పరిస్థితి ఇప్పుడు బాగోలేదన్న నిజాన్ని గ్రహించాలని ఆయన అన్నారు.

# రాష్ట్ర ప్రజలందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలి: ఎంపీ కేశినేని శివనాథ్

- రాయనపాడులో శ్రీ సోమేశ్వర స్వామి వారి శివ మందిరంలో విగ్రహ ప్రతిష్ట హోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్...ఆలయంలో ప్రత్యేక పూజలు





రాయనపాడు: జనసముద్రం ప్రతినిధి సురేష్


రాష్ట్రప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో చెరువు వద్ద నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి శివాలయంలో బుధవారం నిర్వహించిన శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలను అభినందించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని ఎంపీ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాయనపాడు సర్పంచ్ కాటంనేని పూర్ణ, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలంనేని సాంబశివరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మ శేఖర్,జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి గ్రామ టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మంచినీరు అందరికోసమా..? కొందరికే పరిమితమా..?




జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరితేది 25

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,బట్టపనుకుల పంచాయతీకి చెందిన చిన్న కాట్రగెడ్డ గ్రామంలో కన్నీళు మింగుతున్న కుటుంబాల వేదన హృదయ విదారకంగా మారింది.ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి,గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలని ఉద్దేశించినాడఆ నీరు అందరికీ అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత ఏడాది నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో గ్రావిటీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు.అనంతరం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నీటి వనరుల అభివృద్ధి పథకం కింద సుమారు రూ.4,60,000 నిధులతో వాటర్ ట్యాంక్‌ను అనుసంధానం చేశారు.ఉద్దేశ్యం ఒకటే! ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం.అయితే గ్రామస్తుల ఆరోపణల ప్రకారం ఆ నీరు కొన్ని ఇళ్లకే పరిమితమైందని,ఒక ఇంటికి మాత్రం కావాలనే నీటి సరఫరా నిలిపివేస్తున్నారని చెబుతున్నారు. గ్రామానికి చెందిన పాంగి గంగరావు, చిట్టిబాబు,దావీదు,శ్రీను తదితరులు పలుమార్లు పంచాయతీ సర్పంచ్ దేశగిరి బాలకృష్ణను కలిసి విన్నవించినప్పటికీ సరైన స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీరు లభించక కలుషిత గెడ్డ నీరు తాగాల్సి వస్తోందని,దాని వల్ల డయేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులతో పాటు ప్రస్తుతం టీబీతో మంచానికే పరిమితమయ్యానని బాధితుల్లో ఒకరు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు.రాజకీయ కోణంలో చూడకండి సార్ మాకు కావలసింది ఒక్కటే-తాగునీరు. మౌలిక వసతుల్లో మొదటిది మంచినీరు. మా ప్రాణాలతో చెలగాటం ఆడకండి అంటూ రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు.గ్రామంలో ఒక్కటే తెగకు చెందిన కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, నీటి పంపిణీలో వివక్ష ఉందన్న భావన బలపడుతోంది.మంచినీరు అందరికోసమా? కొందరికే పరిమితమా?అనే ప్రశ్న గ్రామంలో మారుమోగుతోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణం స్పందించి,సమగ్ర విచారణ చేపట్టి ప్రతి ఇంటికీ సమానంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో ఆలస్యం మరింత ప్రమాదకరం అవుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# కుక్కమూడి వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కుక్కమూడి ప్రసాద్, పేరుపోగు జార్జి



జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఫిబ్రవరి 25;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో కుక్కమూడి వారి పుష్పాలంకరణ కార్యక్రమం జరిగింది. ఈ పుష్పాలంకరణ వేడుక దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్ తమ్ముడు కుక్కమూడి యోసేపు కుమార్తె అమృత వర్షిణి ది.

ఈ పుష్పాలంకరణ వేడుకలో కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి పాల్గొని వర్షిణి ని ఆశీర్వదించటం జరిగింది.

# గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, మర్రిపాలెంలో 7 రోజుల డ్రోన్ టెక్నాలజీ శిక్షణ ఘనంగా ముగింపు






జిల్లా ఇంచార్జి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి తేది 25

అల్లూరి జిల్లా కొయ్యురు ప్రధానమంత్రి ఉషా (పీఎం యూ.ఎస్. ఎచ్. ఏ) పథకం కింద గిల్ స్కీమ్ ద్వారా, గౌవ ర్నమెంట్ డిగ్రీ,ఫర్ ఉమెన్ మర్రిపాలెం లో ఫిబ్రవరి 18వ తేదీన ప్రారంభమైన 7 రోజుల డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమంఘనంగా ముగిసింది.ఈకార్యక్రమానికి సి.ఎం.ఎస్.లబోర్టోరీస్ ఆధ్వర్యంలో శిక్షణ అందించబడింది.

ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్‌గా డాక్టర్. వి. చిట్టిబ్బాయి వ్యవహరించగా, కన్వీనర్‌గా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ గారు సమగ్ర పర్యవేక్షణ చేశారు. ఆమె మార్గదర్శకత్వంలో అధ్యాపకులు, కోఆర్డినేటర్లు, విద్యార్థినులు సమన్వయంతో శిక్షణను విజయవంతంగా నిర్వహించారు. ప్రతి తరగతిని స్వయంగా పరిశీలిస్తూ, తరగతులు సజావుగా కొనసాగేందుకు కృషి చేశారు.

ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్‌గా శివ కార్తికేయ (సీఈఓ, కేదార్ హరి హేమ డ్రోన్ టెక్నాలజీ మరియు ఏరోలన్స్ టెక్నాలజీ) పాల్గొని విద్యార్థినులకు ప్రాక్టికల్ మరియు థియరీ శిక్షణ అందించారు. డ్రోన్ పైలట్ మరియు ప్రొఫెషనల్ డ్రోన్ ఫోటోగ్రాఫర్ కూడా వాలెడిక్టరీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థినులకు భవిష్యత్తులో ఎలా అభివృద్ధి చెందాలో సూచనలు అందించారు. పైలట్ ఇంజినీర్ చిరాగ్ సర్ డ్రోన్లలో కలిగే సాధారణ లోపాలను ఎలా గుర్తించి, ఎలా మరమ్మతులు చేయాలో వివరించారు.

ఈ కార్యక్రమానికి ఫిజిక్స్ లెక్చరర్ డా. రాజబాబు గారు కోఆర్డినేటర్‌గా పనిచేసి, ప్రతిరోజూ విద్యార్థినుల హాజరు, అవసరాలు, నిర్వహణ అంశాల్లో అహర్నిశలు శ్రమించారు. ఇంగ్లీష్ లెక్చరర్ డా. జి. మేరీ పుష్ప గారు కూడా కార్యక్రమం సాఫల్యానికి తోడ్పాటునందించారు. సి. ఎం. ఎస్. ప్రతినిధులు చంటి బాబు మరియు లలిశ గారు అన్ని ఏర్పాట్లలో సహకరించారు.

ఈ 7 రోజుల శిక్షణలో విద్యార్థినులు విశేషంగా పురోగతి సాధించారు. మొదట్లో ఉన్న భయాన్ని అధిగమించి,ధైర్యం,ఆత్మవిశ్వాసంపెంపొందించుకున్నామని వారు తెలిపారు. కొందరు విద్యార్థినులు “బంగారు పతకం సాధించిన ఆనందం కంటే ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నమ్మకం మరింత ఆనందాన్నిచ్చింది” అని అభిప్రాయపడ్డారు. ఒక విద్యార్థిని డ్రోన్ ఎగరేస్తూ ఎంతో ఆనందంగా అనిపించిందని, రైతుగా ఉన్న తన తండ్రికి ఒక డ్రోన్ కొనివ్వాలని సంకల్పించిందని తెలిపింది.

ఆదివాసీ ప్రాంతాల బాలికలు అకాడెమిక్ చదువుల్లోనే కాకుండా ఆధునిక సాంకేతిక రంగాల్లోనూ రాణించగలమని ఈ శిక్షణ ద్వారా నిరూపించామని విద్యార్థినులు గర్వంగా పేర్కొన్నారు.

కార్యక్రమం చివరలో రిసోర్స్ పర్సన్ శివ కార్తికేయ గారు ప్రేరణాత్మక ప్రసంగం అందించగా, జాతీయ గీతం “జనగణమన” ఆలపనతో కార్యక్రమం ఘనంగాముగిసింది. భవిష్యత్తులో డ్రోన్ టెక్నాలజీలో మరింత అభివృద్ధి సాధించాలని విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమం కళాశాల చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

# విధులకు డుమ్మా కొట్టిన పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలి-ఒంటిమిట్ట జడ్పీటీసి ముద్దుకృష్ణారెడ్డి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 25:

ఒంటిమిట్టమండలంచింతరాజుపల్లెగ్రామపంచాయతీ కార్యదర్శి చైతన్య విధులకు డుమ్మా కొట్టినందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి కోరారు. ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో బుధవారం ఒంటిమిట్ట మండల అధ్యక్షురాలు అక్కి లక్ష్మీదేవి అధ్యక్షతన ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం జరిగింది.






**ఈసమావేశంలో జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డిమాట్లాడుతూ**

మూడు పంచాయతీలకు ఇన్చార్జిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి విధులకు గైర్హాజర్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఉప పశు వైద్య శాలల్లో పశు వైద్య సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారని అధికారులు దృష్టికి సభ్యులు తెచ్చారు. ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువు కాలువలకు పుడికలు తీయడం మరమ్మతులు చేయడం వంటి పనులు చేపట్టాలని అధికారులను కోరారు. ఒంటిమిట్ట వ్యవసాయ శాఖ అధికారి మంజుల రాణి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో యూరియా వాడకం తగ్గించాలన్నారు. యూరియా వాడకంతో పంటలకు తెగుళ్ల వస్తాయన్నారు. అంతేగాక పశువుల మేత కూడా యూరియా వాడడంతో పశువులకు జబ్బులు వచ్చి పాలు కూడా కలుషితమవుతాయన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాసిరకం కోడిగుడ్లను పంపిణీ చేసి పిల్లల అనారోగ్యానికి గురి చేస్తున్నారని కట్టా యానాదయ్య అధికారుల దృష్టికి ఇచ్చారు. అధికారులు సర్వేలు చేస్తున్నారు గాని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని ప్రచారం కూడా చేయడం లేదని సర్పంచ్ శివ నారాయణ సభ దృష్టికి తెచ్చారు. సాలా బాద్ సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి మోటర్లు చెడిపోయి ప్రజల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అన్నారు కానీ తమకు కేవలం ఒక నెల మాత్రమే పదవీకాలం ఉందని మోటార్లకు బిల్లులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ, ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భావన రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ శంకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏ ఈ జయ కేశవరెడ్డి, మండల స్థాయి అధికారులు ఎంపీటీసీ సుంకేసుల భాష తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ





గొల్లపూడి : జనసముద్రం ప్రతినిధి సురేష్

ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం” అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు.

త్వరలో శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు

**ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ**

జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండాపార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గొల్లపూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నగ్రా వాసు , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, , టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిట్టెంపాడు గ్రామంలో తహసీల్దార్ పి.మురళి బాబు పర్యటన.

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.ఫిబ్రవరితేది25

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, చిట్టెంపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్టెంపాడు గ్రామాన్ని మండల తహసీల్దార్ పి.మురళి బాబు,ఆర్ఐ తగ్గే రాజన్నదోర సందర్శించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ పి.మురళి బాబు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా ఐవిఆర్ఎస్ (IVRS) వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు.మీ ఇంటి వద్ద నుంచి చెత్త సేకరణ జరుగుతుందా? కనీసం వారానికి రెండుసార్లు అయిన చెత్త సేకరణ జరుగుతుందా? వంటి ప్రశ్నలకు ఫోన్ ద్వారా స్పందించాలని సూచించారు. చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నట్లయితే ‘1’ నొక్కి మీ సమ్మతి తెలపాలని కోరారు.అలాగే గ్రామంలో ఉన్న రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,రోడ్డుకు ఆనుకొని ఉన్న ఆర్ & బి (=&దీ) స్థలాలను వెంటనే ఖాళీ చేయించేలా చర్యలు తీసుకోవాలని వీఆర్వో మధుబాబుకు బాధ్యతలుఅప్పగించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేమాలి నూకాలమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి బస్తిపాటి నాగరాజు

**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**



కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజుగురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దావెంకన్నతో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపి బస్తిపాటి నాగరాజు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. . అనంతరం వీరంతా కాసేపు మార్చిలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడుకున్నారు.

## కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 38 వేల రూపాయలు విలువ చేసే...

### ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 25:**

పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కంభంపాడు గ్రామస్తులు, కీర్తిశేషులు బెల్లంకొండ కోదండ రామయ్య కుమారులు కోటేశ్వరరావు, రామ్మోహన్. వీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ ను కోసా (కంభంపాడు ఓల్డ్ స్టూడెంట్స్) సభ్యులు వితరణగా ఇచ్చారు. దీని విలువ దాదాపు 38వేల రూపాయిలు విలువ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వెస్లీ మాట్లాడుతూ.. ఓల్డ్ స్టూడెంట్స్ అందరూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఇది రోగులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విషయంలో హెల్త్ అసిస్టెంట్ డి.మురళీధర్ ముఖ్య భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ జయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ కే.సుబ్బారెడ్డి స్టాఫ్ నర్స్ మరియ రాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు ముఖ్యఅతిథిగా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

లక్కిరెడ్డిపల్లి మండలం డి రామాపురం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నిర్మించి ప్రాణ ప్రతిష్ట 21 తేదీ చేసినారు ఆ రోజు నుంచి యజ్ఞాలు చేస్తూ 25 వ రోజు అయినా బుధవారం అంగరంగ వైభవంగా మండలంనలుమూలలనుంచిభక్తులుతండోపతండాలుగా వచ్చి డి రామాపురం గ్రామస్తులు తో కలిసి. ఈరోజు ధ్వజస్తంభం ప్రతిష్ట చేసినారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొన్నారు.

వీరితోపాటుగా కూటమి నాయకులు బిజెపి కృష్ణయ్య. కొండూరు వెంకటరామరాజు, యనమల విశ్వనాథ్. కొండూరు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 25 ద్వారకాతిరుమల.**





ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం శుభాంగ గ్యాస్ ఏజెన్సీ చింతమనేని హనుమంతరావు కుమారుడు వివాహం బుధవారం ద్వారకాతిరుమల శేషాద్రి కొండపైన గల మాధవ కళ్యాణమండపంలో జరిగింది .

ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో ఆబ్కాబ్ చైర్మెన్ గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, ఏ ఏం సి చైర్మెన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత,నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 25 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి బుధవారం ఏలూరు వాస్తవ్యులు ప్రభల వెంకటేశ్వరరావు శర్మ కుటుంబ సభ్యులు రూ. 1,00,116/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బ్రాండును అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## గురజాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త మీద వైసిపి రౌడీ మూకల హత్యాయత్నం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల మండలం, ఫిబ్రవరి 25;**





గురజాల మండలంలోని తేలుకుట్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త, వడ్డెర బీసీ నాయకుడు బత్తుల ఏడుకొండలు ని వైసీపీ మూకలు పులిపాడు నుంచి ధైద వెళ్లే రోడ్డు మీద బైకు ఆపి దుర్మార్గంగా పథకం ప్రకారం.. రెండు కాళ్లు విరిగిపోయేలాగా కొట్టి చంపడానికి ప్రయత్నం చేశారు. బత్తుల ఏడుకొండలు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గురజాల ప్రభుత్వాసుపత్రి నుంచి గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## కూరగాయల మార్కెట్ కు స్థలం కేటాయించాలని కలెక్టర్ ని కోరిన షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

లక్కిరెడ్డి పల్లె మండలం లో కలెక్టర్ పర్యటనలో భాగంగా పెద్దపల్లి దగ్గర కలెక్టర్ ని కలిసి కూరగాయల సంత జరుపుకోవడానికి స్థలం కేటాయించాలని కోరిన లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేఫీనాయక్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే ఎమ్మార్వో కి గవర్నమెంట్ స్థలంలో 50 సెంట్లు గుర్తించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని చైర్మన్ షఫీ నాయక్ తెలియజేశాడు

## గన్నవరం మటన్ మార్కెట్‌కు శాశ్వత తాగునీటి సౌకర్యం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో సమస్యకు పరిష్కారం

**గన్నవరం ఫిబ్రవరి 25 ( జనసముద్రం ప్రతినిధి సురేష్)**

గన్నవరం మటన్ మార్కెట్‌లో ఏళ్ల తరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న 19 మంది దుకాణదారులు నీటి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతని చెబుతూ, వెంటనే అధికారులతో మాట్లాడి మార్కెట్ వరకు పైప్‌లైన్ పనులు పూర్తి చేయించి తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.

ఈ సందర్భంగా గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ ను దుకాణదారులు సన్మానం చేశారు.



చిరకాల వాంఛను నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం వినతి పత్రం ఇచ్చిన కొద్ది రోజుల్లోనే పైప్‌లైన్ పనులు పూర్తి కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా నిర్ణయాలు తీసుకునే యార్లగడ్డ వెంకట్రావు వంటి నాయకులు ఉండటం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా వ్యాపారులు కొనియాడారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, జాస్తి శ్రీధర్‌కు మరియు సహకరించిన పంచాయతీ అధికారులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన కౌలు చట్టం తీసుకురావాలి సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కవులు చట్టాన్ని తీసుకురావాలని గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు గన్నారం నియోజవర్గ రైతు సంఘం ఆధ్వర్యంలో గన్నవరం ఎమ్మార్వో కార్యాలయంలో సూపర్డెంట్ భవానికి వినతిపత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా రామచంద్ర జోషి మాట్లాడుతూ**

అన్నదాత సుఖీభవ పథకానికి గతంలో 9400 కోట్ల రూపాయలు ఉండగా ప్రస్తుత బడ్జెట్లో 6660 కోట్లకు తగ్గించటం రైతులు పట్ల ప్రభుత్వ చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో మెజార్టీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం కౌలు రైతులను విస్మరించటం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్డీ రాయితీ క్రింద 2000 కోట్లు అవసరం అయితే కేవలం 250 కోట్లు కేటాయించటం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అభద్రత భావం ఏర్పడుతుందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు కనీసం 10 శాతం నిధులు కేటాయించాలి ప్రస్తుతం బకాయి క్రింద 27,500 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు 3500 కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలి, ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి, ధరలు స్థిరీకరణ కింద 3000 కోట్లు రైతుల లకు వడ్డీ రాయితి కింద 2000 కోట్లు ఉచితం పంట ల బీమా కింద 2 వేల కోట్లు కేటాయించాలి, మైనర్ ఇరిగేషన్ పనులు కోసం 5000కోట్లు కేటాయించాలి,రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని సాగు ప్రాజెక్టులు పూర్తి చేయాలి ., నిర్వాసితులకు సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలి,రైతులు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి ఆదుకోవాలి, కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచేలా రాష్ట్ర



ప్రభుత్వం ఒత్తిడి తేవాలి,రాష్ట్రాన్నికి వెన్నుముకలైన రైతాంగం ఆర్థికంగా నష్ట పోకుండా ఉండాలంటే ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గన్నవరం సిపిఐ నియోజవర్గ సమితి కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, సహయ కార్యదర్శి చాగంటి పాటి వెంకటేశ్వరరావు, కట్టివరపు విజయరావు, బోయపాటి శివరామకృష్ణయ్య, తిరివిది నాగేశ్వరావు,నందం బసవేశ్వర రావు,,కట్టివరపు మోహన్ రావు. తదితరులు పాల్గొన్నారు

## మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేని వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు యనమల మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ పిబ్రవరి 25**

లక్కిరెడ్డిపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, తమ పత్రిక సాక్షి పేపర్లలో అసత్య వార్తలు ప్రచురిస్తున్నారని లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు యనుమల మదనమోహన్ తెలియజేశారు. బుధవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యనుమల మదన్ మోహన్ మాట్లాడుతూ

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వెలిగల్లు ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు చెరువుల వరకు నీరు నింపుతామని ఇచ్చిన హామీ మేరకు, గత కొన్ని రోజులుగా లక్కిరెడ్డిపల్లి, రామపురం మండలాల్లోని అనేక గ్రామాలకు చెందిన చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు నిరంతరంగా నీరు విడుదల చేస్తున్నారు.

ఈ క్రమంలో భాగంగా గత 20 రోజులుగా దిన్నెపాడు పెద్ద చెరువుకు కూడా వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీరు మళ్లించబడింది. అయితే, దిన్నెపాడు గ్రామానికి చెందిన స్థానిక వైసీపీ నాయకుడు




దిన్నెపాటి గజేంద్ర రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం చెరువుకు వెళ్లాల్సిన నీటిని అడ్డుకొని, తన మనుషులతో వంక దారి మళ్లించి తనకు చెందిన ఇంటి వెనుక ఉన్న సుమారు పది ఎకరాల వేరుశనగ పంటకు, పది ఎకరాల మామిడి తోటకు అక్రమంగా నీరు మళ్లించుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా చెరువుకు నీరు వెళ్లకుండా అడ్డుపడటమే కాకుండా, మంత్రివర్యులకు చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో ఆయనే స్వయంగా సాక్షి దినపత్రికలో తప్పుడు కథనాలు ప్రచురింపజేయడం అత్యంత బాధాకరమని యనుమల మదన్ మోహన్ మరియు దిన్నెపాడు గ్రామ చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.


దిన్నెపాడు గ్రామ పరిధిలోని కోమిటివాని చెరువు,కృష్ణాపురం కుంట, దిన్నెమీదపల్లె తూర్పు కుంటలకు నీరు నింపడమే కాకుండా, దిగువ ప్రాంతాల్లోని మామిడి తోటలు, వరి పంటలకు సాగునీరు అందించిన ఘనత పూర్తిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కే దక్కుతుందని ఆయకట్టుదారులు స్పష్టం చేశారు.

ఇప్పటికీ దిన్నెపాడు గ్రామంలో కాలవల ద్వారా వెలిగల్లు నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉందని గ్రామస్తులు వెల్లడించారు. కావున, వాస్తవాలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేయడం మానేసి, ప్రజా భంగం కలిగించే చర్యలపై తగిన చర్యలు తీసుకోవాలని యనమల మదన్ మోహన్ కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి తో పాటు సుబ్బరాజు, మండ్ల రామాంజనేయులు, సయ్యద్ మసూద్, డీలర్ అన్వర్, రిజ్వాన్, చింతకుంటపల్లి బాబు, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆర్కే హేమంత్, రవిశంకర్, కులాయప్ప, వెంకటరమణ, కావలి ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్నవరం శ్రీ మల్లికార్జున (ఇంగ్లీష్ & తెలుగు) హై స్కూల్ నందు సైన్స్ ఎక్స్పో









**గన్నవరం:జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం పట్టణం సుబ్బారావు నగర్ ఉన్న శ్రీ మల్లికార్జున హైస్కూల్ లో నందు నేడు అనగా ది.25.02.2026 బుధవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్పో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని గౌరవ అతిథిగా గన్నవరం సర్కిల్ ఇన్ స్పెక్టర్ దీ.ఏ. శివ ప్రసాద్ విచ్చేసి వైజ్ఞానిక సాంకేతిక ప్రదర్శన ను ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ ల ను పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల చెందిన సుమారు 600 మందివిద్యార్థులు మరియు ఉపాధ్యాయులు

**ఈ సందర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాధవీలత మాట్లాడుతూ**

2020 లో అటల్ టింకరింగ్ ల్యాబ్ కేటాయించడం జరిగిందన్నారు. నేడు మేము 4 ప్రాజెక్టులతో మొదలు పెట్టి నేడు 150 ప్రాజెక్టులు వరకు స్వయంగా విద్యార్థులు చే తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు తెలియజేశారు. ప్రధానంగా విద్యార్థులు తయారుచేసిన వాటిలో ఇ-టెక్నాలజీ కి సంబంధించిన కొన్ని ప్రాజెక్టులు స్మార్ట్ అటెండెన్స్ , స్మార్ట్ సిటీ - స్మార్ట్ హాస్పటల్, స్నేక్ డిటెక్టర్ అలారం, స్మార్ట్ బ్రిడ్జి, స్మార్ వీల్ చైర్, స్మార్ట్ లైబ్రరీ, యాక్సిడెంట్ ప్రివెన్షన్ విత్ ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, ఆటోమేటిక్ టోల్ గేట్, పెట్ ఫీడింగ్, డ్రిప్ ఇరిగేషన్, నాచురల్ ఫ్రిడ్జ్, స్మార్ట్ జీబ్రా క్రాసింగ్, వైర్ లెస్ కార్ ఛార్జింగ్ స్టేషన్లు, ఆటోమేటిక్ రెల్వే గేట్ వంటి పలు ప్రాజెక్టులను సందర్శన కోసం ప్రదర్శనలో ఏర్పాటు చేశామన్నారు..

అనంతరం విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత మరియు ఆలోచనా శక్తి వికసించేటట్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.. సిఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ నేడు ఎక్స్ పో సందర్శించడం వల్ల సమయం వృధా కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ద్వారా సెకన్లో మన నిర్దేశించుకున్న పనిని సెకన్ల వ్యవధిలో పూర్తి చేయవచ్చున్నారు.


ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు గన్నె వెంకట్రంవు,చిన్ని మాధవీ , కొంగర మాణిక్యాలరావు, జగదీశ్వరరావు , పాఠశాల కరస్పాండెంట్ ఎన్. చిన



వెంకట్రాయుడు, ప్రధానోపాధ్యాయు ది. మాధవీలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేసి ఈ వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించి ప్రాజెక్టులలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు .

# నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే యార్లగడ్డ విన్నపం

**- రాష్ట్రంలో సమగ్ర ఇంటర్న్‌షిప్ విధానం : ఎమ్మెల్యే యార్లగడ్డ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్న మంత్రి నారా లోకేష్**
**- విద్యార్థుల ఉపాధి కోసం ఇంటర్న్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్న మంత్రి నారా లోకేష్**
**- కేవలం ఉత్తర్వులు ఇస్తే సరిపోదు.. విద్యార్థులకు సరైన గైడెన్స్, మానిటరింగ్ అవసరం : మంత్రి లోకేష్**
**- మార్చి 30 న కేసరపల్లిలో AI, డేటా సైన్స్, ఫ్యూచరిస్టిక్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని ప్రారంభించాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే యార్లగడ్డ**






**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి ఇంటర్న్‌షిప్ అవకాశాల ప్రాముఖ్యతను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో వివరించారు. గతంలో తాను కేడీసీసీ బ్యాంకులో 120 మందికి ఇంటర్న్‌షిప్ ఇప్పించగా, వారిలో 40 మందికి హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇస్తే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కోరారు. అలాగే, గన్నవరం నియోజకవర్గంలోని కేసరపల్లి సెక్రటేరియట్ భవనంలో హెచ్‌సీఎల్ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా సైన్స్, సర్వీస్ నౌ వంటి ఫ్యూచరిస్టిక్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, దీనిని మార్చి 30న మంత్రి లోకేష్ ప్రారంభించాలని ఆహ్వానించారు.

కృష్ణా జిల్లాను తిరిగి పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు మలవల్లి వంటి ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రోత్సహించాలని, సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ అయిన 'సీ–డాక్' (C`DAC) కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో విద్యార్థుల కోసం ఒక సమగ్రమైన ఇంటర్న్‌షిప్ విధానాన్ని రూపొందించేందుకు యార్లగడ్డ నాయకత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తాను కూడా గతంలో విదేశాల్లో ఇంటర్న్‌షిప్‌లు చేయడం వల్ల ఎంతో ప్రయోజనం పొందానని, అయితే కేవలం జీవో ఇస్తే సరిపోదని, విద్యార్థులకు సరైన గైడెన్స్ మరియు మానిటరింగ్ ఉండాలని అభిప్రాయపడ్డారు.

ఒక సమగ్రమైన మరియు సమర్థవంతమైన ఇంటర్న్‌షిప్ విధానాన్ని రూపొందించడానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో వివిధ ప్రాంతాల నుంచి మరో నలుగురు సభ్యులను ఈ కమిటీలో చేర్చి, వారు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కమిటీ ఇచ్చే సూచనలు మరియు ఫీడ్ బ్యాక్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మేలు చేకూరేలా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను బలోపేతం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 25,**

ఏపీలెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగాబుధవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో జరిగిన ఎమ్మెల్యేల క్రికెట్ పోటీల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు ఉత్సాహంగా పాల్గొన్నారు,

ఈ స్పోర్ట్స్ మీట్ రాష్ట్ర ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు, ఆరోగ్యకరమైన క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించేందుకు నిర్వహించబడుతోంది, ఇందులో భాగంగా జరిగిన క్రికెట్‌మ్యాచ్‌లోమంత్రి రాంప్రసాద్ నాయకత్వంలోని



జట్టులో ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు సభ్యుడిగా పాల్గొని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు, మైదానంలో ఉత్సాహంగా ఆడుతూ సహచర ప్రజాప్రతినిధులతో కలసి జట్టు భావనను చాటిచెప్పిన ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు,

ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనసభా సభ్యులు హాజరై క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులను నీటితో నింపుతాం

**- ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**
**- మామిడితోటలు , వాటర్షెడ్ పనులు, చెక్ డాంలను, డకోటా గుంతలను పరిశీలించినా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని అప్ప కొండయ్య గారిపల్లి, దిన్నిపాడు, కోనంపేట లక్కిరెడ్డిపల్లి పంచాయతీలలో ఈరోజు కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యటించారు.

మామిడి తోటలను వాటర్ షెడ్ పనులు, చెక్ డాం లను డకోట గుంతలను పరిశీలించారు. ఎస్ సి హాస్టల్స్ ను తనికి చేశారు.వెలిగళ్ళు ప్రాజెక్టు నుంచి లక్కిరెడ్డిపల్లి మండలానికి అన్ని చెరువులకు నీటి నింపేందుకు ప్రణాళిక రూపొందించి అధికారుల ద్వారాముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ప్రెస్ మీట్ లోవిలేకరులకు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.

దొర్రిచెరువు లోనికి వెలిగళ్ళు నుంచి నీటిని కాలువ నుంచి నీటిని నింపిన విధానాని పరిశీలించారు. వరి పైరు పై రైతులు శ్రద్ధచూపరాధన్నారు. ఈ ఏడాది మామిడి లో మంచి దిగుబడు రావచ్చని అధికారులు ఆయన ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధి లో మామిడి చెట్లు ఇవ్వడం రైతులకు అందించడం వల్ల రైతుకు లాభసాటి ఉంటుందని అధికారులు తెలియచేశారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడి 1 సెంటర్లో పిల్లలను తూకాలను వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారో లేదా అని అంగన్వాడీ వర్కర్లను అడిగి తెలుసుకున్నారు. మేనుప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా మినరల్ వాటర్ ఎల్ఈడి టీవీ ని విద్యార్థులకు కల్పించాలనిబ్ వార్డెన్ లకు సూచించారు. బాత్రూములను పరిశీలించారు పాత బిల్డింగును రిపేరు చేయించాలని. వార్డెన్ జనార్ధన్ శివకుమార్. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లే రోడ్డు సిమెంట్ రోడ్డును, ఆసుపత్రి ప్రాంగణాన్ని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఆస్పత్రి అభివృద్ధి చైర్మన్ వెంకట రామరాజు ప్రభుత్వ ఆసుపత్రికి రావాల్సిన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వైద్య సదుపాయం కల్పించాలని మెడికల్ ఆఫీసర్ విష్ణు ప్రసాద్ సులోచన , ఉమ డాక్టర్లకు సలహా ఇచ్చారు . అధికారులను దృష్టికి తీసుకొచ్చారు

ఉద్యానవన జిల్లా అధికారి పి డి వెంకటరత్నం, తాసిల్దార్ క్రాంతి కుమార్, ఈ ఓ ఆర్ డి లు ఉషారాణి, శివప్రసాద్, టిడిపి ఇన్చార్జ్ మదన్మోహన్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్, శివప్రసాద్, ఏపీఓ తిరుపాలు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, రాజశేఖర, ఎం ఆర్ ఐ రమేష్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు నాగమణి , అనీషా, నాగ మణి, ఐసిడిఎస్ జహరాభి, పి డి హైమవతి తదితరులు పాల్గొన్నారు ,

# ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లి స్పోర్ట్స్ మీట్‌లో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 25,**

ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరిభాగంగాబుధవారంవిజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో జరిగిన ఎమ్మెల్యేల క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ స్పోర్ట్స్ మీట్ రాష్ట్ర ప్రజాప్రతినిధుల మధ్యస్నేహపూర్వకవాతావరణాన్నిపెంపొందించేందు కు,ఆరోగ్యకరమైనక్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించేందుకు నిర్వహించబడుతోంది, ఇందులో భాగంగా జరిగిన మైదానంలో ఉత్సాహంగా ఆడుతూ సహచర ప్రజాప్రతినిధులతో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కలసి జట్టు భావనను చాటిచెప్పిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు,

ఈకార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనసభా సభ్యులు హాజరై క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.

కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో



కొనసాగింది.

# కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలకు ఎంపీ విపిఆర్‌కు ఆహ్వానం




**నెల్లూరు ,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 25.**

2.10 కోట్లతో స్వామి పుష్కరిణిని పునరుద్ధరించిన విపిఆర్ దంపతులు మార్చి 7న కోనేరులో స్వామివారి చక్రస్నానంకొండ బిట్రగుంటలో వెలిసిన కలియుగప్రత్యక్షదైవంశ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామివా రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసిందిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆలయ ఈవో రాధాకృష్ణ ఆహ్వానించారు.

ఈ మేరకు బుధవారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డిని కలిసిన వారు.. బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 26నుంచివచ్చేనెల8వరకుస్వామివారిబ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించనున్న వారు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దాతృత్వంతో రూ.2.10 కోట్లతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి పుష్కరిణిని పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి.

ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా నూతన కోనేరులో వచ్చే నెల 7న స్వామివారి చక్రస్నానం నిర్వహించేందుకు ఆలయఅధికారులు, అర్చకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలి



**లక్కిరెడ్డిపలి,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి25**

పాల డైరీ యాజమాన్యం డైరీ వద్ద జాగ్రత్తలు పాటించాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగవల రంగారెడ్డి పేర్కొన్నారు బుధవారం లకిరెడ్డిపల్లి లోని పాల డైరీ కేంద్రాలను ఆయన పరిశీలించారు పాల డైరీలో జాగ్రత్తలు పాటించకపోతే రాజమండ్రిలో జరిగిన సంఘటనలు జరుగుతాయని పాల డైరీ యాజమాన్యం జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి సంఘటనలు జరగవు అన్నారు అధికారులు పాల డైరీ కేంద్రాలను పరిశీలన చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలు పెరుగు అన్ని ప్రజలకు సక్రమ పద్ధతులు అద్దేటట్టు చూడాలన్నారు

# దివ్యాంగుల కుటుంబానికి నిత్యవసర సరుకులు బియ్యం దుప్పట్లు నగదు



**రేణిగుంట జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 25**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంపాడు బీసీ కాలనీ నివాసులు దివ్యాంగుల కుటుంబం ప్రభుత్వ పెన్షన్కు నోచుకోని కుటుంబం ఒకే కుటుంబీకులు నలుగురు దివ్యాంగులు కాగా ఒక్కరికి కూడా ప్రభుత్వ పెన్షన్ అందని వార్తను తెలుసుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి గౌరవ అధ్యక్షులు అరుణ రెడ్డి నూతనంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జాతీయ గాంధీ అవార్డు గ్రహీతలు చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి, గౌరవ అధ్యక్షులు ఎదల అరుణ రెడ్డి, లతా రియాలిటీ యూట్యూబ్ ఛానల్ అధినేత మధులత ఆధ్వర్యంలో దివ్యాంగుల కుటుంబానికి నిత్యవసర సరుకులు బియ్యం బస్తా దుప్పట్లు మరియు నగదు అందించనున్నట్లు పత్రికారంగానికి ఒక ప్రకటనలో జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు

# గోడకొండ్ల జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**చింతపల్లి, ఫిబ్రవరి 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలంలోని గోడకొండ్ల వెంకటేశ్వర నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడింది. ఈ కార్యక్రమం ఎంఈఓ పాలకూర్ల జనన్యా పర్యవేక్షణలో జరిగింది. విద్యార్థులు వివిధ పరిపాలనా హోదాలను స్వీకరించి బాధ్యతలు నిర్వర్తిస్తూ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. హెచ్‌ఎం పురుషోత్తం రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావనలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎం, హెచ్‌ఎం వంటి హోదాల్లో వ్యవహరించారు. రోల్ ప్లే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విద్యార్థులు అందరి ప్రశంసలు అందుకున్నారు.ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చి. అరుంధతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎ. ఉపేందర్, ఎం. సుష్మ, పి. వసంత, బద్రావతి, శైలజ పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# నిజాయితీ చాటుకున్న దంపతులు పోగొట్టుకున్న పర్సు బాధితుడికి అందజేత





**( జనసముద్రం) ఫిబ్రవరి 25 టేక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామానికి చెందిన కటిక భాష ఇటీవల పనిమీద శంకరంపేట్ కు బయలుదేరాడు వారి మధ్యలో పర్సు పోగొట్టుకున్నాడు అందులో ఆయనకు సంబంధించిన కీలకమైన పత్రాలు మరియు నగదు ఉన్నాయి నగదు ఐదువేల రూపాయలు గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాన్ కార్డు పాన్ కార్డు మరియు డ్రైవింగ్ లైసెన్స్ పర్సులో ఉన్నాయి

సకాలంలో స్పందించిన సూరంపల్లి దంపతులు అటుగా వెళుతున్న సూరంపల్లి గ్రామానికి చెందిన కురుమ నరసింహులు మరియు ఆయన భార్య కురుమ లక్ష్మి లకు ఈ పర్సు లభించింది తమ నిజాయితీని చాటుకుంటూ వారు వెంటనే ఆ పర్సు స్థానిక పోలీస్ స్టేషన్లో

**అప్పగించారు పోలీసులు అభినందనలు:**

దంపతుల నిజాయితీని చూసి పోలీసులు వారిని ప్రత్యేకంగా అభినందించారు అనంతరం పోలీసులు బాధితుడైన కటికే భాషను పిలిపించి . తన పోగొట్టుకున్న విలువైన పత్రాలు తిరిగి దొరకడంతో భాష ఆ దంపతులకుమరియు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న తిరువూరు వైసిపి నాయకులు

## పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరు పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రామడుగు రామకోట చారి (ఆర్.ఆర్.కె. చారి), గీతం స్కూల్ కరస్పాండెంట్ గీతమ్స్ చారి ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, బిసి సెల్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు, టిడిపి నాయకులు మాదల హరిచరణ్ (కిట్టు), మోదుగ వెంకటేశ్వరరావు, యంద్రాతి కిరణ్, తూళ్లురి అనిల్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, చిన్న జమలయ్య, షేక్ హుస్సేన్, షేక్ ఉమర్, కందిమళ్ల సాయి సునీల్, టిడిపి మహిళ నాయకులు మాధవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లిలో ఏరిస్వామి తాత మహోత్సవం ఘనంగా





- అయ్యవారిపల్లిలో ఆధ్యాత్మిక వేడుకల సందడి
- ఏరిస్వామి తాత మహోత్సవానికి భక్తుల భారీ తరలి రాక
- రాతిదూలం లాగుడు పోటీలతో గ్రామంలో క్రీడా ఉత్సాహం
- భూమిరెడ్డి మహానంది రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమ ప్రారంభం
- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొని అభినందనలు
- భక్తులకు విశేషంగా నిర్వహించిన అన్నదానం
- ఐక్యత, సంప్రదాయం ప్రతిబింబించిన మహోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 25, అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం:**
రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో వెలసిన అవధూత శ్రీశ్రీశ్రీ ఏరిస్వామి తాత మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడింది. మహోత్సవం సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.
మహోత్సవంలో భాగంగా నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలకు భూమిరెడ్డి మహానంది రెడ్డి శ్రీకారం చుట్టారు. యువకులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని రసవత్తరంగా మార్చారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, చియేడు సర్పంచ్ గంగాధర్ రెడ్డి పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
మహోత్సవానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి భూమిరెడ్డి మహానంది రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భోజనాన్ని స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.
మొత్తంగా ఈ మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహం, గ్రామీణ సంప్రదాయం, క్రీడా స్పూర్తి సమ్మిళితంగా విజయవంతంగా కొనసాగింది.

# దామెరలో గోపాల్ మిత్ర ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య శిబిరం



**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 25,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో బుధవారం గోపాల్ మిత్ర ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 120 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటి ఆరోగ్య పరిస్థితి, పోషణ విధానం, రోగ నిరోధక చర్యలపై సమగ్రంగా పరిశీలించారు. పశువుల యజమానులకు సరైన పోషకాహారం అందించడం, సమయానికి టీకాలు వేయించడం, కాలానుగుణ వ్యాధులను నివారించే చర్యలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పశుసంవర్ధక రంగంలో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడి మరియు ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాధాకిషన్, అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ ఎన్. సత్యప్రసాద్ రెడ్డి, డి.ఎల్.డి.ఏ.ఈ.ఓ సంపత్ రావు, స్థానిక వెటర్నరీ డాక్టర్ దీపిక రెడ్డి, మామునూరు ఆర్‌టీసీఎల్ఎడి బాలాజీ, డాక్టర్ వెంకటరాజు, డాక్టర్ తిరుపతి, గోపాల్ మిత్ర ట్రైనర్ రోజారాణి, సూపర్వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే గోపాల్ మిత్ర బృందం పాశం సదానందం ఆధ్వర్యంలో రైతులు మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు తమ పశువులను శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే పశుసంవర్ధక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని రైతులు అభిప్రాయపడ్డారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

- డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం, ఫిబ్రవరి 25:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.
గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి, గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని, అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి, నేరస్తులను పట్టుకుని, సొత్తును రికవరీ చేసి, భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమేస్పందించివారికిఅండగాఉండాలనిసూచించారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్- అలైవ్ -2026 రెండో విడతలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ, బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి, పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు





- అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి: ఎంపీ కేశినేని శివనాథ్
- హెచ్.బి.కాలనీ నూరే ఇలాహీ మసీద్ లో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో ఇఫ్తార్ విందు

**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**
పండుగలు పరమత సహనానికి ప్రతీకలని, ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనమని,రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్షలు క్రమశిక్షణ, ఆత్మపరిశీలన, సహనం వంటి విలువలను పెంపొందిస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.
పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ హెచ్.బి. కాలనీలోని అనన్య అపార్ట్‌మెంట్స్ పక్కన ఉన్న నూరే ఇలాహీ మసీదులో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో43వ డివిజన్ అధ్యక్షుడు మొరబోయిన రాంబాబు, డివిజన్ మైనార్టీసెల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొనాలని ప్రార్థించారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులతో కలిసి పండ్లు తిన్నారు. ఆ తర్వాత బుధవారం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు ఎంపీ కేశినేని శివనాథ్ ఇఫ్తార్ విందు స్వయంగా వడ్డించారు.
అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నూరే ఇలాహీ మసీద్ లో నమాజ్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా వుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో కలిసి మసీద్ పెద్దలతో మాట్లాడి తెలుసుకున్న చిన్న చిన్న సమస్యలను రంజాన్ పండుగ తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడ నగరం చాలా గొప్ప విశిష్టత వున్న నగరం ..ఇక్కడున్న అన్ని పండుగలు కులమతాలకు అతీతంగా అందరూ కలిసి చేసుకుంటారని తెలిపారు. ఈ నగర అభివృద్ధి ముస్లిం పాత్ర మరవలేమంటూ వారికి అండగా వుంటానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయాలు చైర్మన్ ఎమ్మెస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పతావుల్లా, 43వ డివిజన్ అధ్యక్షులు మోర బోయిన రాంబాబు, 43వ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అహ్మద్,మైనారిటీ నాయకులు షేక్ ఖాదర్. షేక్ షాబుద్దీన్ పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎండి అన్సర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరిముల్లా 54వ డివిజన్ అధ్యక్షులు అజీజ్, 55 వ డివిజన్ అధ్యక్షులు ఎండి జాహిద్ , 42 డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి నజీబ్, 43 డివిజన్ ముస్లిం మత పెద్దలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో నిలిచిపోయిన గొర్రెల పథకం వెంటనే అమలు చేయాలి

- ఫ్రీజ్‌లో ఉన్న బ్యాంక్ ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలి
- మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని, ఎమ్మెల్సీ నెల్లికంటి



తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకాటి శ్రీహరి కి వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని , ఎమ్మెల్సీ నెల్లికంటి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం, ఫిబ్రవరి 25:**
తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకాన్ని తక్షణమే అమలు చేసి, ఫ్రీజ్‌లో ఉన్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలను వెంటనే అన్‌ఫ్రీజ్ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు.
ఈ మేరకు వారు బుధవారం తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని హైదరాబాద్‌లో కలసి వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో యాదవ, కురుమ (గొల్ల) వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం, వారి సాంప్రదాయ వృత్తులకు మద్దతు అందించేందుకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల జీవితాల్లో సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధించడమే ఈ పథక లక్ష్యమని పేర్కొన్నారు.
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, 20 గొర్రెలు + 1 పొట్టేలు (మొత్తం 21) కలిగిన యూనిట్‌ను 75 శాతం సబ్సిడీతో అందించేందుకు నిర్ణయించారని తెలిపారు. ప్రతి యూనిట్‌కు లబ్ధిదారులు బ్యాంకుల్లో రూ.45,000 డిపాజిట్ చేసినట్లు తెలిపారు.
మునుగోడు ఉప ఎన్నికల సమయంలో లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయగా, ఇప్పటికీ వాటిని అన్‌ఫ్రీజ్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.
ఖాతాలు ఫ్రీజ్‌లో ఉండటంతో బ్యాంకు లావాదేవీలు నిలిచిపోయి, వ్యవసాయ కార్యకలాపాలు, పత్తి విక్రయాల ద్వారా వచ్చిన డబ్బులు కూడా వినియోగించుకోలేక కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం తక్షణమే స్పందించి, అర్హులైన లబ్ధిదారుల ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేసి, గొర్రెల పంపిణీ పథకాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పథకం అమలులో ఆలస్యం జరగకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఐలయ్య యాదవ్, జగన్ యాదవ్, సురేష్ యాదవ్, అయోధ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, మంగ వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రం, ఫిబ్రవరి 25:**
జాతీయ పంచాయతీ అవార్డులు 202324లో భాగంగా పచ్చదనంపరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు.
ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లనుతప్పనిసరిగా వినియోగించుకోవాలని, బహిరంగ విసర్జన చేయరాదు అని, గ్రామస్థులకు సూచించారు.
ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.
గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు, మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
గ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో, ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
గ్రామ లైబ్రరీలో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల వెంట ఉన్న గుంతలను సరిచేయడానికి అవసరమైన రోలర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని, ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పరిరక్షణ, మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, శిక్షణ డి పి ఓ అనూష, ఎంపీడీవో అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్, డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట పంచాయతీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీతంపేటలో ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram